క్లుప్తంగా

కొలువు చేస్తూ గ్రూప్2లో ప్రతిభ


గోపిచంద్

దండేపల్లి: మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన యశ్వంత్‌నాయక్–చంద్రకళ దంపతుల కుమారుడు అజ్మీరా గోపిచంద్, బీటెక్ చదివాడు. ఉద్యోగ ప్రయత్నంలో భాగంగా 2019లో పంచాయతీ కార్యదర్శి ఉద్యోగాన్ని సాధించాడు. ప్రస్తుతం జన్నారం మండలం కిష్టాపూర్ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఉన్నత ఉద్యోగం సాధించాలనే తపనతో, ఓ వైపు ఉద్యోగం చేస్తూనే గ్రూప్2కు ప్రిపేర్ అయ్యాడు. ఇటీవల విడుదలైన ఫలితాల్లో 379 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 266, ఎస్టీ కోటాలో 10వ ర్యాంకు సాధించాడు.

సీఎం రేవంత్‌రెడ్డిపై ఫిర్యాదు


మంచిర్యాలటౌన్: పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మంచిర్యాలటౌన్: తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకులు మంచిర్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు గాదె సత్యం, గోదుల రవీందర్ రెడ్డి, తోట తిరుపతి, ఎర్రం తిరుపతి, పడాల రవీందర్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకులపై ఫిర్యాదు


పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న ఎన్‌ఎస్‌యూఐ నాయకులు

జన్నారం: సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకుడు కందుల మధు, విజయరావులపై శుక్రవారం మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి సోహెల్ మాట్లాడుతూ సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఇక నుంచి ఊరుకునేది లేదన్నారు. ఎన్‌ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు సాయినాయక్, మండల ఇన్‌చార్జి తరుణ్, రాజేశ్, పూర్ణ చందర్ తదితరులు పాల్గొన్నారు.

మూగజీవిని రక్షించిన యువకులు


గుంతలోంచి ఎద్దును తీస్తున్న యువకులు

భీమిని: మండలంలోని బుగ్గ మల్లన్న ఆలయం వద్ద ఉన్న గుంతలో పడిపోయిన ఎద్దును రక్షించి యువకులు శుక్రవారం ఉదారత చాటుకున్నారు. ఆలయం దగ్గరలో ఉన్న గుంత దగ్గరికి నీరు తాగేందుకు వెళ్లిన ఎద్దు ప్రమాదవశాత్తు అందులో జారి పడింది. గుంతలో దిగబడిన ఎద్దును గమనించిన స్థానికులు, యువకులు తాళ్ల సహాయంతో ఎద్దును బయటకు తీసి రక్షించారు. ఎండలు ఎక్కువవుతున్న నేపథ్యంలో గ్రామాల్లో నీటి తొట్లు ఏర్పాటు చేసి మూగజీవాల దాహార్తి తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

నాణ్యత గాలికి..



మందమర్రిరూరల్: మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో పనులు పూర్తయ్యి నెల రోజులు కూడా గడవకముందే పగుళ్లు తేలుతున్నాయి. మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో సుమారు రూ.కోటి పైచిలుకు నిధులతో వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. మండలంలోని వెంకటాపూర్ ఎమ్మెల్యే కాలనీలో నిర్మించిన మురుగు కాలువ పగుళ్లు తేలినా మండల అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. అభివృద్ధి పనుల విషయంలో ఉన్నతాధికారులు ప్రత్యేక అధికారులతో తనిఖీలు చేయించాలని కోరుతున్నారు.


బెల్లంపల్లి: రంగులు చల్లుకుంటున్న వాకర్స్


తాండూర్: హోలీ ఆడుతున్న చిన్నారులు


చెన్నూర్ హోలీ ఆడుతున్న చిన్నారులు


మంచిర్యాలక్రైం: బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు


భీమారంలో..


శ్రీరాంపూర్: వేడుకల్లో ఐఎన్‌టీయూసీ నాయకులు

హోలీ.. రంగుల కేళీ

జిల్లాలో హోలీ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. చిన్నాపెద్దా తేడా లేకుండా యువకులు, చిన్నారులు, మహిళలు పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొన్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపారు. సింగరేణి కార్మిక క్షేత్రంలో సంబరాలు ఘనంగా జరిగాయి. కార్మికులు, కార్మిక సంఘాల నేతలు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. కూడళ్లు, మైదానాల్లో కార్మికులు, వారి కుటుంబ సభ్యులు రంగులు పూసుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బెల్లంపల్లి బజారు ఏరియా ప్రాంతంలో ఏసీపీ ఏ.రవి కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మంచిర్యాల పట్టణంలో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావుకు ఆయన నివాసంలో బీఆర్‌ఎస్ నాయకులు, టీబీజీకేఎస్ నాయకులు రంగులు పూసి వేడుకలు జరిపారు. దండేపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర గిరిజన సహకార సంఘం చైర్మన్ కోట్నాక తిరుపతి పాల్గొని హోలీ ఆడారు. కాగా జిల్లావ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

-సాక్షి నెట్‌వర్క్


మందమర్రిరూరల్: ఏరియా జీఎంకు రంగు పూస్తున్న సేవాసమితి అధ్యక్షురాలు


కాసిపేట: ముత్యంపల్లిలో..


కోటపల్లి: కేజీబీవీలో..


చెన్నూర్‌లో వాకర్స్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు


జైపూర్‌లో..


జైపూర్ పవర్ ప్లాంటులో..


చెన్నూర్: కామదహనం చేస్తున్న యువకులు


దండేపల్లిలో..


చెన్నూర్‌రూరల్: హోలీ ఆడుతున్న మహిళలు


భీమిని: జన్కాపూర్‌లో..


మంచిర్యాలటౌన్: వైశ్య సంఘం సభ్యులు


మంచిర్యాలటౌన్: దివాకర్‌రావుకు రంగు పూస్తున్న నాయకులు


మంచిర్యాలటౌన్‌జిల్లా కేంద్రంలో హోలీ జరుపుకుంటున్న మహిళలు


జన్నారం: హోలీ సంబరాలలో యువకులు


మంచిర్యాలటౌన్: జెడ్పీ బాలుర మైదానంలో..


నెన్నెలలో హోలీ వేడుకల్లో పాల్గొన్న యువకులు


వేమనపల్లి: రంగులు పూసుకుంటున్న యువకులు

పవర్‌స్ప్రేతో హోలీ



దండేపల్లి: సాధారణంగా హోలీ రంగులను బాటిళ్లలో కలుపుకుని ఒకరిపై ఒకరు చల్లుకుంటారు. లేదంటే చేతులతో పూసుకుంటారు. దండేపల్లి మండల కేంద్రంలో మాత్రం ఓ యువకుడు పొలాలకు మందు పిచికారీ చేసే పవర్‌స్ప్రే డబ్బాలో రంగు నీళ్లు కలిపి దారివెంట వెళ్లేవారిపై స్ప్రే చేస్తూ హోలీ ఆడాడు. అందరూ అతడిని వింతగా చూశారు.

మరమ్మతులు చేయరూ..!

నెన్నెల: వేసవిలో విద్యుత్ సరఫరా లేకపోయినా, కరెంట్ బోరు మోటార్లు పని చేయకున్నా పల్లెల్లో చేతి పంపులే దిక్కు. అలాంటి చేతి పంపులు మండలంలోని గ్రామాల్లో 134 ఉండగా అందులో సగం వరకు పని చేయడం లేదు. పలు గ్రామాల్లో మరమ్మతులకు నోచుకోక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. డైరెక్ట్ పంపింగ్ ద్వారా గ్రామాల్లో నీటి సరఫరా జరుగుతుండటంతో విద్యుత్ సరఫరా ఉన్నప్పుడే నీరు సరఫరా అవుతోంది. విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయం ఏర్పడటంతో నీటి సరఫరా కాక ప్రజలు తిప్పలు పడుతున్నారు. నిత్యావసరాలకు, పశువుల అవసరాలకు వేసవిలో బోరు నీటినే వినియోగిస్తుంటారు. చాలా చోట్ల చేతి పంపులు మూలన పడ్డాయి. నిర్వహణ లేకపోవడంతో మరమ్మతుల్లో జాప్యం జరుగుతోంది. మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇప్పుడే ఇలా ఉంటే ఏప్రిల్, మే నెలల్లో నీటి ఎద్దడి తలెత్తే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెడిపోయిన చేతి పంపులకు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.


నెన్నెల హైస్కూల్ ఎదుట మరమ్మతులకు నోచుకోని చేతిపంపు

నేటి నుంచి ఒంటిపూట బడులు

మంచిర్యాలఅర్బన్: ఎండల తీవ్రత నేపథ్యంలో ఈనెల 15నుంచి పాఠశాలల్లో ఒంటిపూట తరగతులు నిర్వహించాలని విద్యాశాఖ ఆదేశాలు జారీచేసింది. సర్కారు బడులతోపాటు ప్రైవేట్, ఎయిడెడ్ అన్ని మేనేజ్‌మెంట్ పరిధిలోని పాఠశాలల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నారు. ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయని డీఈవో యాదయ్య తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

మంచిర్యాలటౌన్: రాష్ట్ర ప్రజలు, రైతులు, వివిధ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై అసెంబ్లీలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీసిన జగదీశ్ రెడ్డిని సభ నుంచి సస్పెండ్ చేయడం సరికాదని జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తా వద్ద శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకులు రాస్తారోకో చేశారు. వారు మాట్లాడుతూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడం అంటే ప్రశ్నించే గొంతుకను నొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సస్పెన్షన్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు గాదె సత్యం, గోగుల రవీందర్ రెడ్డి, ఎర్రం తిరుపతి, తోట తిరుపతి, పడాల రవీందర్, కర్ర శంకర్, గట్టయ్య, కార్ల తిరుపతి, వొడ్నాల రవీందర్, కందుల ప్రశాంత్, జాడి భానుచందర్, కాటంరాజు, అమృతరాజ్ పాల్గొన్నారు.

భీమారం: అసెంబ్లీ నుంచి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కలగూర రాజ్‌కుమార్, దాసరి మధునయ్య, బబ్లూ సాగర్, దాసరి కళావతి, ఆత్కూరి రాము పాల్గొన్నారు.


మంచిర్యాలటౌన్: రాస్తారోకో చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

రామకృష్ణాపూర్: బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్‌చౌక్‌లో శుక్రవారం కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను అసెంబ్లీలో ఎత్తిచూపినందుకు ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశామన్నారు. రాజరమేశ్, సుదర్శన్‌గౌడ్, సంపత్, రామిడికుమార్ పాల్గొన్నారు.

లక్సెట్టిపేట: అసెంబ్లీలో జగదీశ్వర్‌రెడ్డిని సభ నుంచి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ బీఆర్‌ఎస్ నాయకులు అంబేడ్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నందుకు సస్పెండ్ చేయడం దారుణమన్నారు. లింగయ్య, శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, చిన్నయ్య, చాంద్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

చెన్నూర్: ప్రభుత్వ వైఫల్యాలను ప్రభుత్వానికి ఎత్తిచూపితే జగదీశ్వర్‌రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడం హేయమైన చర్య అని బీఆర్‌ఎస్ నియోజకవర్గం నాయకుడు రాజా రమేశ్ అన్నారు.


భీమారం: దహనం చేస్తున్న నాయకులు


రామకృష్ణాపూర్‌లో..


చెన్నూర్‌లో..

భారీ వృక్షాలు తొలగింపు

మందమర్రిరూరల్: ప్రభుత్వం రూ.లక్షలు వెచ్చించి నర్సరీలు ఏర్పాటు చేసి ఖాళీ స్థలాల్లో విరివిగా మొక్కలు నాటి కాపాడుతుంటే మండలంలోని వెంకటాపూర్ (గుడిపెల్లి)లో ప్రహరీ ఏర్పాటు నేపథ్యంలో భారీ వృక్షాలను తొలగించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చుట్టూ ఉన్న మూడు దశాబ్దాల క్రితం నాటి వృక్షాలను గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండా తొలగించడంపై పలువురు మండిపడుతున్నారు. వృక్షాలను తొలగించే బదులు పక్క నుంచి ప్రహరీ వచ్చే విధంగా గోడ నిర్మాణం చేస్తే బాగుండేదని పేర్కొంటున్నారు. భారీ వృక్షాలను తొలగించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


తొలగించిన భారీ వృక్షాలు